భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

5, జనవరి 2026, సోమవారం

భారత్ సమాచార్

# కర్నూలు జిల్లాలో పడగవిప్పిన ఫ్యాక్షనిజం



**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ హింస మరోసారి పడగ విప్పింది. ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామంలో సోమవారం ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. పాతకక్షల నేపథ్యంలోనే ఈ హత్యలు జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతులను గ్రామానికి చెందిన బోయ పరమేశ్, బోయ వెంకటేశ్‌గా గుర్తించారు. ఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. హత్యలకు పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గతేడాది ఫిబ్రవరి 24న జరిగిన ఓ హత్యకు ప్రతీకారంగానే ఈ ద్విహత్యలు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసు బలగాన్ని మోహరించారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

© 2026 Bharath Samachar